

సైదాపూర్: వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో 1988-89 పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం



గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల..



మానకొండూర్ మండలంలోని వెల్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..



హుజూరాబాద్ పట్టణంలో...

అ'పూర్వ' సమ్మేళనం

హుజూరాబాద్/మానకొండూర్/గంగాధర/సైదాపూర్: గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-20, సైదాపూర్ మండల కేంద్రం వెన్కెపల్లి ఉన్నత పాఠశాల 1988-89, హుజూరాబాద్ పట్టణంలోని విశ్వప్రగతి విద్యాలయం 2004-05, మానకొండూర్ మండలంలోని వెల్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ఆవరణ, అక్కడక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్కచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ నుండి దూరమైన తోటి స్నేహితులకు నివాళి అర్పించారు. చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తామని నిర్ణయించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

రైతువేదికలు అన్నదాతలకు వరం

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: నాలుగైదు గ్రామాలను క్లస్టర్‌గా చేసి క్లస్టర్ పరిధిలోని రైతులకు అనుకూలంగా నిర్మించిన రైతువేదికలు అన్నదాతలకు వరంగా మారాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని బూర్గుపల్లి, గర్శకుర్తి గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను ఆదివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులందరూ ఒకే చోట సమావేశమై వ్యవసాయంపై చర్చించుకోవడానికి, సంబంధిత అధికారుల సూచనలు తెలుసుకోవడానికి రైతు వేదికలు ఉపయోగపడుతాయన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, మద్దతు ధర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఒకప్పటి బీడుభూములు తెలంగాణ ఏర్పడిన తర్వాత సాగు భూములుగా మారయన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సాగి రమ్యమహిపాల్ రావు, అలువాల నాగలక్ష్మితిరుపతి, ఎంపీపీ శ్రీరాం మధుకర్, ఎంపీటీసీలు లక్ష్మి, రజిత, శంకర్‌గౌడ్, రమేష్ పలుగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో బీరప్ప దేవాలయం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కుర్మ సంఘం నాయకులు కోరారు. ఆదివారం సంఘం అధ్యక్షుడు పుల్ల బీరయ్య ఆధ్వర్యంలో నాయకులు బూరుగుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరపు అనిల్, సంఘం నాయకులు మల్లయ్య, రాజు, పర్శారాం, బీరయ్య, మల్లయ్య పలువురు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం ఇస్తున్నమహిళలు

శంకరపట్నం: గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరు చేయాలని మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన ముస్లిం మహిళలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని మహిళలు పేర్కొన్నారు.

పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న భూమారెడ్డి

చొప్పదండి: పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో చేపట్టాలని మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి అన్నారు. ఆదివారం సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. ఇసుక తక్కువ, డస్టు ఎక్కువగా వాడటంతో నాణ్యత దెబ్బతింటుదని, సైడ్ డ్రైన్ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

గుర్తింపుకార్డులు ఇవ్వాలి

గన్నేరువరం: పద్మశాలీ కులస్తులకు జౌళిశాఖ గుర్తింపు కార్డులను అందజేయాలని పద్మశాలీ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూర తిరుపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. గుర్తింపు కార్డుల ద్వారా యాభై ఏళ్లు నిండినవారికి పింఛన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రూ.2 వేల పింఛన్‌ను రూ.5 వేలకు పెంచాలని కోరారు. పద్మశాలీలు ఆర్థికంగా స్థిరత్వంగా సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో మండల కార్యవర్గసభ్యులు వెల్ది తిరుపతి, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

పరామర్శ

గంగాధర: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన పొత్తూరి మహేశ్ అనే యువకుడు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. యాభై కిలోల బియ్యం అందజేశారు. పిల్లల చదువులకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చాడు. వెంట మల్యాల ఎంపీటీసీ వంశీందర్, జనగాం శేఖర్, కోటేశ్వర్, సంపతి అశోక్, పొత్తూరి ప్రభాకర్, శంకర్, గంగాధర శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, కొమురయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.

మానకొండూర్ నియోజకవర్గస్థాయి

సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్



టీ షర్టులు పంపిణీ చేస్తున్న పెట్టం రమేశ్

తిమ్మాపూర్: మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే మొగిలిపాలెం క్రీడాకారులు ధరించే టీషర్టులను బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేశ్ ఆదివారం ఆవిష్కరించారు. ఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో పెట్టం రమేశ్, తుమ్మనపల్లి కనకారావు మొగిలిపాలెం క్రికెట్ టీం సభ్యులకు టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రికెట్ టోర్నమెంట్ సజావుగా సాగడానికి క్రీడా సభ్యులకు క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సాయిల్ల కొమురయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజారుద్దీన్, ఆగండ్ల సంపత్, క్రీడాకారులు సయ్యద్, రహమాన్, రజనీ, అల్తాఫ్, అరుణ్, షాకీర్, ముజాకీర్, రావుఫ్, హమీద్, రిజ్వాన్, సన్నీ, హరీశ్, మునావర్, బాసిర్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న సాయిని మల్లేశం

చిగురుమామిడి: ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని తక్షణం అమలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సుందరగిరిలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు డి. లక్ష్మినారాయణ అధ్యక్షత వహించిన సమావేశంలో మల్లేశం మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరారు. అర్హులకు దళితబంధు పథకం అమలు చేయాలని, నిరుద్యోగభృతి హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా లీగల్‌సెల్ కో కన్వీనర్ బాకం సంపత్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బి. వంశీకృష్ణ, కె శంకర్, వంగర మల్లేశం, బి. ప్రశాంత్, శ్రీనివాస్ ఆయా గ్రా మాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



మాట్లాడుతున్న ఎస్సై రాజన్న

హుజూరాబాద్: మద్యం సేవించి వాహనాలు నడిపొద్దని ఎస్సై రాజన్న అన్నారు. ఆదివారం అంబేడ్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ఎత్నిక్ థియేటర్ ఆర్ట్స్ సొసైటీ సభ్యులు, పోలీసుల సహకారంతో డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడానికి నాటకం ప్రదర్శించారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటకం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో దర్శకుడు శివరాంరెడ్డి, నాగరాజు, సంగీత్, కార్తిక్, వెంకట్, నాగరాజు, అంజి, సాయికిరణ్, సంతోష్, హరీశ్, రోహిత్, మ్యూజిక్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ కాంపిటీషన్ స్పెషల్ కో ఆర్డినేటర్‌గా సజ్జు మహ్మద్



సజ్జు మహ్మద్

జమ్మికుంట: రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటీషన్ హుజూరాబాద్ నియోజకవర్గ స్పెషల్ కోఆర్డినేటర్‌గా సజ్జు మహ్మద్‌ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ను స్ఫూర్తిగా క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని, 76618 99899 నంబర్‌కు మిస్డ్ కాల్ ద్వారా జూన్ 17వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జూన్ 18వ తేదీన ఆన్‌లైన్లో పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 44 బహుమతులు ఉంటాయని, మొదటి బహుమతి ల్యాప్‌ట్యాప్, రెండో బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతి ట్యాబ్ గెలుపొందిన వారికి అందజేస్తారని, మహిళ టాపర్‌కు స్పెషల్ గిఫ్ట్‌గా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, పది స్మార్ట్ వాచ్‌లు, పది ఇయర్ బర్డ్స్ ,పది హార్డ్ డ్రాప్స్, పది పవర్ బ్యాంకులు బహుకరించనున్నామని వివరించారు.

పోపా నూతన కార్యవర్గం



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

హుజూరాబాద్: హుజూరాబాద్ మండలం పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) సమావేశం స్థానిక టెట్రా మోడ్రన్ స్కూల్‌లో కడవేర్గు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అల్లి శ్రీనివాస్ సంఘం నివేదికను ప్రవేశపెడుతూ ఐదేళ్లలో సంఘం సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం పోపా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక తౌటం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చందుపట్ల జనార్దన్, అధ్యక్షుడిగా గంజి జయవర్దన్, ప్రధాన కార్యదర్శిగా మండల వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా కడవెరుగు శోభారాణి, చందుపట్ల రామ్మూర్తి, పుల్లి రాజలింగం , కోశాధికారిగా మంచికట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సందుపట్ల సదానందం, సంయుక్త కార్యదర్శిగా మండల సదాశివ, ప్రచార కార్యదర్శిగా మంతెన రాజేశ్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు రాజు, తాళ్ల దామోదర్, లకుం సాంబయ్య, వెల్దండి వెంకటరమణ, దొంత హరికిషన్ ఎన్నికయ్యారు. సమావేశంలో విడపు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వొడ్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేవా తిమ్మాపూర్ మండల కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

తిమ్మాపూర్: కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేవా) తిమ్మాపూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నామని సంఘం వ్యవస్థాపకుడు కంది కృష్ణారెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా తుమ్మల మహేశ్, ఉపాధ్యక్షులుగా వెంకన్న హమీద్, జితేందర్, కుమార్, ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, సహాయ కార్యదర్శిగా కె. శ్రీనివాస్, కోశాధికారిగా కృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికకు ముందుగా నిర్వహించిన సమావేశంలో సంఘం బలోపేతంపై సభ్యులు చర్చించారు. రైతే రాజు అని, రాజుకు వెన్నెముక మోటార్ వైండింగ్ వర్కర్లు అని పేర్కొన్నారు. అంతకుముందు రైతు కొండాల్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మెంగని రమేష్, జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వార్డు కమిటీ



అధ్యక్షుడిని అభినందిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి 15వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడిగా పాతకాల ఓదేలు , ఉపాధ్యక్షుడిగా బిల్లడి శ్రీపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా తనుగుల రాజేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా పాతకాల అనిల్‌లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేశ్, రైతుసమితి అధ్యక్షుడు మిరుపల తిరుపతిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హమాలీలకు టీషర్టులు పంపిణీ



రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో హమాలీలకు ఆదివారం శ్రీ రాఘవేంద్ర వైద్యశాల కరీంనగర్ వారు అందజేసిన టీషర్టులను సర్పంచ్ గుండి మానసప్రవీణ్ అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, రంగు అశోక్, పొన్నం పర్శారాం, ఇలియాస్, శంకర్, హరీష్‌లతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

వీర సావర్కర్ జయంతి



రామడుగు: యువతకు వీర సావర్కర్ స్ఫూర్తి ప్రదాత, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎస్సై అంజయ్య కోరారు. మండలంలోని గోపాల్‌రావుపేట ప్రధాన చౌరస్తాలో ఆదివారం వీర సావర్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ సమన్వయ విభాగం రామడుగు శాఖ నాయకులు పాకాల రాములు, ఎడవెల్లి మహిపాల్‌రెడ్డి, ముదగంటి సత్యనారాయణరెడ్డి, కర్యాద హన్మంతరెడ్డి, పల్లెర్ల శేఖర్ పలువురు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నాయకుల నిరసన



జమ్మికుంట: మున్సిపల్ పరిధి 22వ వార్డులో పాత మార్కెట్ ఏరియాలోని రోడ్డు మధ్యలో డ్రైనేజీ గుంత సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్‌గౌడ్ ప్లకార్డులతో ఆదివారం నిరసన తెలిపారు. మూడేళ్లుగా వర్షం నీరు పోయేందుకు రోడ్డు మధ్యలో గుంతతవ్వి వదిలేశారని, ఇప్పటివరకు సమస్య పరిష్కరించలేదని ఆరోపించారు. రోడ్డు మధ్యలో వాహనదారులు గొయ్యి తవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్లలోకి వర్షం నీరు చేరుతుందన్నారు. మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎస్‌జీడీసీ చైర్మన్‌ను కలిసిన నాయకులు



జమ్మికుంట: తెలంగాణ రాష్ట్ర (షీప్ అండ్ గోటు డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఎస్‌జీడీసీ చైర్మన్ దూదిమెంట్ల బాలరాజును హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకుడు అన్నప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు కరీంనగర్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం కేసీఆర్ అప్పగించిన బాధ్యతలు దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఉద్యమ నాయకుడని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు తోడేటి మధు, గందం రవి, కారింగుల రాజేందర్, బుడిగె శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

రామడుగు: మండల కేంద్రంలో ఆదివారం టీటీడీపీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షులు అమిరిశెట్టి సుధాకర్, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పూరెల్ల రాజగోపాల్‌గౌడ్, నాయకులు కోరె గట్టయ్య,అనుపురం వెంకటేష్‌గౌడ్, హరీష్, మనోజ్‌గౌడ్,పర్శారాం, శ్రీను, వెంకటేష్, కనకయ్య, అరుణ్‌భగత్‌లతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో టీటీడీపీ నాయకులు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, బైరి తిరుపతి,సముద్రాల సంపత్,శ్రావణ్, ఆయాన్,తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

హుజూరాబాద్: మున్సిపల్ పరిధిలోని కిందివాడలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు సమర్పించారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనంతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం ప్రెసిడెంట్ శ్రీపతి ఎల్లయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్, డైరెక్టర్లు రవీందర్ గౌడ్, శ్రీపతి కుమార్ గౌడ్, కేక్కర్ల సారయ్యగౌడ్, తాళ్లపల్లి సుదర్శన్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, పంజాల రామశంకర్ గౌడ్, పంజాల హరీష్ గౌడ్, మురళిగౌడ్ తదితర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోలిరామయ్యపల్లిలో..

రామడుగు: మండలంలోని గోలిరామయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ ఉప్పు రాధమ్మ ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఇంటింటి నుంచి మహిళలు నెత్తిన బోనంతో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్‌రావు, సీనియర్ న్యాయవాది రాంరెడ్డి, అంజనీప్రసాద్, తేజ్‌దీప్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.



రామడుగు: ఆలయం వద్ద పట్నం వేస్తున్న పూజారులు



హుజూరాబాద్: ఆలయానికి వెళ్తున్న గౌడ కులస్తులు